క్లుప్తంగా

శాస్త్రోక్తంగా సత్యనారాయణ స్వామి వ్రతం



బంగారుపాళెం: మాధవనగర్‌లో సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు

బంగారుపాళెం: మండలంలోని మాధవనగర్‌లోని బ్రహ్మానందాశ్రమంలో శనివారం సత్యనారాయణస్వామి వ్రత పూజను వైభవంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణస్వామి మూల విగ్రహానికి ఆశ్రమ నిర్వాహకులు కేశవానంద స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని మండపంలో కొలువుదీర్చి స్వామివారి వ్రత పూజను నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు వ్రతంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, పరిసర గ్రామస్తులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి

చిత్తూరు అర్బన్: 'మీ చుట్టు పక్కల ఎక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా.. సంఘ విద్రోహ శక్తులు ఎవరైనా ఉన్నట్లు అనిపిస్తే వెంటనే మాకు ఫోన్ చేయండి. మీ పేరు, వివరాలు ఎవరికీ చెప్పం'' అని చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన సంతపేటలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి, స్థానిక ప్రజలతో టూటౌన్ సీఐ నెట్టికంఠయ్యతో కలిసి సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ సారా, అక్రమ మద్యం, గంజాయి విక్రయాలు, వ్యభిచారం లాంటివి ఎక్కడైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే తనతో పాటు (డీఎస్పీ-9440796704, వన్ టౌన్ సీఐ-9440796707, టూటౌన్ సీఐ-9491074517, తాలూక సీఐ-9440796713) అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నిందితులను వెంటనే పట్టుకోవడం జరుగుతుందన్నారు. యువత పెడదారుల్లో వెళ్లకుండా చైతన్యం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. కాలనీల్లో ఉంటున్న స్థానికులు సైతం పోలీసులకు సహకరించి, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం సీఐ నెట్టికంఠయ్య, సిబ్బంది కలిసి స్థానిక సచివాలయంలో రాత్రి నిద్ర చేశారు.

నేడు బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ

చిత్తూరు కార్పొరేషన్: నగరంలో ఆదివారం బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక 28వ డివిజన్ వినాయకపురంలో ఉదయం 10 గంటలకు ఓ ఫంక్షన్ హాలులో, అనంతరం 35వ డివిజన్ న్యూకయినికట్టు వీధిలో ఓ కల్యాణ మండపంలో కార్యక్రమం ఉంటుందన్నారు. స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఐరాలలో..

ఐరాల: కాణిపాకం వరసిద్ధి పంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 10.30 గంటలకు మండల స్థాయి బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ హాజరవుతారని చెప్పారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని ఆయన కోరారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన రేపు

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ సోమవారం నగరంలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ నాయకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటలకు మిట్టూరులో చాయ్ పే చర్చ, 10 గంటలకు కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి నివాళి, అనంతరం వివేకానంద విగ్రహం వద్ద నుంచి నిర్వహించనున్న తిరంగా ర్యాలీలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు నాయకులతో, సాయంత్రం 4 గంటలకు మీడియా, మేధావులతో సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న మహేష్ ఫ్యాన్స్

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరంలో శనివారం సినీ నటుడు మహేష్‌బాబు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేపీ శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అన్నదానం చేశారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో భారీగా అభిమానులు పాల్గొన్నారు.

ప్రమాదమని తెలిసినా..!



రోడ్డు పక్కన చేతికి అందే ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

గుడిపాల: ప్రమాదమని తెలిసినా పట్టించుకోకుండా ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గుడిపాల మండలం వసంతాపురం గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలకు పిచ్చి మొక్కలు పెరిగి తీగలు చుట్టుకున్నాయి. మరోవైపు దారిలో కూడా చెట్లు ఎత్తుగా పెరిగి కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతున్నాయి. దీంతో తరచూ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఫ్యూజ్‌లు ఎగిరిపోతుండడంతో కరెంట్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీంతో పాటు ఇక్కడ విద్యుత్‌లైన్లు చేతికి అందే ఎత్తులో ఉండడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అదమరిస్తే అంతే..!

గుడిపాల: రోడ్డు వెంబడి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లండి లేదంటే అంతే సంగతులు.. ఈ పరిస్థితి ఎక్కడో కాదు.. గుడిపాల మండలం గొల్లమడుగు గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన చేతికి అందేంత ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అటుగా వెళ్లే వాహనదారులు భయభయంగా వెళ్తున్నారు. వాహనం నడిపేటప్పుడు కంట్రోల్ తప్పిందా ఇక అంతే సంగతులు. ట్రాన్స‌ఫార్మర్ ఎత్తును పెంచడంతో పాటు కంచెను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. పరిస్థితి ప్రమాదకరంగా ఉందని తెలిసినా ట్రాన్స్‌కో అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌లో అగ్గిరవ్వలు

ట్రాన్స్‌ఫార్మర్‌లో తరచూ అగ్గిరవ్వలు ఎగురుతున్నాయి. మండలంలోని వసంతాపురం గ్రామంలో ట్రాన్స్‌కో అధికారులు గ్రామంలోని ఒక వీధికి రెండు సింగిల్ ట్రాన్స్‌పార్మర్లు ఏర్పాటుచేశారు. ఇందులో ఒక ట్రాన్స్‌పార్మర్ కాలిపోయింది. ఇంతవరకు దీనికి మరమ్మతులు చేయలేదు. మరో సింగిల్ ట్రాన్స్‌పార్మర్‌పై కరెంట్ లోడ్ అధికంగా పడుతుండడంతో తరచూ అగ్గిరవ్వలు వస్తున్నాయి. ఒక్కోసారి పెద్ద శబ్దం కూడా వస్తోందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు మరో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



గుడిపాల: వసంతాపురం ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు

అబద్ధపు హామీలతో మోసం



క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

- ఎన్నికల మేనిఫెస్టోని చంద్రబాబు చెత్తబుట్టలో పడేశాడు
- పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్

యాదమరి: బాబు ష్యూరిటీలకు లేదు గ్యారెంటీ ఉండదని.. అబద్ధపు హామీలతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసగించి గద్దెనెక్కిన చంద్రబాబు.. నేడు పవిత్రమైన ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసి ప్రజలను వెన్నుపోటు పొడిచారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం శనివారం మండలకేంద్రం యాదమరిలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు ఇవ్వకుండా షరతులు విధిస్తూ కోతలు విధిస్తున్నారని మండిపడ్డారు. మోసపూరితంగా అవలంభిస్తున్న విధానాన్ని ఎండగట్టారు. జగనన్న పరిపాలనలో ప్రభుత్వం అందించిన నవరత్నాలను, వివిధ సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే అందించారని.. కానీ చంద్రబాబు మాత్రం మోసపూరిత పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. అనంతరం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చేసిన మోసాలని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని, వచ్చే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, జెడ్పీటీసీ కొనాపల్లి మనోహర్, వైస్ ఎంపీపీలు హరనారాయణ రెడ్డి, రవీంద్ర బాబు, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, దూర్వాసులు, కరుణాకర్, పయని, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

తవణంపల్లె: గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక సూచించారు. శనివారం స్థానిక పీహెచ్‌సీలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద హైరిస్క్ గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంగా ఉంటే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలన్నారు. అదేవిధంగా తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం తల్లీబిడ్డకు క్షేమం అన్నారు. గర్భిణులు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఐరన్ మాత్రలు వాడాలన్నారు. అనంతరం అరగొండ అపోలో టోటల్ హెల్త్ ఆధ్వర్యంలో 35 మంది హైరిస్క్ గర్భిణులకు పౌష్టికాహారం, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో అపోలో టోటల్ హెల్త్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రేమానంద్, జనరల్ మేనేజర్ డాక్టర్ అరుణ్, గిరిధర్, గాయత్రి, సీహెచ్‌ఓలు, పీహెచ్ఎన్, ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.



తవణంపల్లె పీహెచ్‌సీలో హైరిస్క్ గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న డాక్టర్ ప్రియాంక, టోటల్‌హెల్త్ వైద్యులు

వైభవంగా పౌర్ణమి వేడుకలు

గుడిపాల: మండలంలోని 197 రామాపురం గ్రామంలో ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. సుప్రభాత సేవతో మేల్కొలిపి కాగడ హారతి ఇచ్చారు. అనంతరం ఆలయంలో వెలసిన విగ్రహ మూర్తులకు అభిషేక కార్యక్రమం విరాట్ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామికి పాలాభిషేకం, పంచాంగ అమృత అభిషేకం జరిపి పుష్పాభియాలంకరణ చేశారు. కలశ పూజ, చంద్రపూజ నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

కాశీలింగేశ్వర స్వామి ఆలయంలో..

గొల్లపల్లి సమీపంలో ఉన్న అత్తిగారిగుట్టలో ఉన్న కాశీలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం విఘ్నేశ్వర, గోపూజ నిర్వహించారు. అభయాంజనేయ స్వామివారికి మహాభిషేకం, అర్చన, దీపారాధన అనంతరం మంగళహారతులతో నైవేద్యం సమర్పించారు. కాశీలింగేశ్వరస్వామికి మహా అన్నాభిషేకం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు కోలాట, భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



ప్రత్యేక అలంకరణలో వీరబ్రహ్మేంద్రస్వామి

వరసిద్ధుడికి విరాళాలు



విరాళం అందజేస్తున్న దాతలు

కాణిపాకం: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామికి శనివారం పలువురు దాతాలు విరాళాలు సమర్పించుకున్నారు. బెంగళూరుకు చెందిన సూర్యచంద్ర నిత్యాన్నదానానికి రూ.ఒక లక్ష విరాళం అందజేశారు. అలాగే తణుకుకు చెందిన లలితాంబిక ఫార్మా టెక్నో సర్వీసెస్ నిర్వాహకులు రవిచంద్ర, బాల బాలాజీ కూడా నిత్యాన్నదానికి రూ.లక్ష, ఆలయ అభివృద్ధికి రూ.లక్ష, గోసంరక్షణ ట్రస్టుకు రూ.లక్ష చొప్పున మొత్తం రూ.3 లక్షలు విరాళాలు అందజేశారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాత

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరం ఈశ్వరగుడివీధిలోని అగస్త్రీశ్వరస్వామి ఆలయం, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఎదుట ఉన్న అనాథలకు శనివారం దాత పార్థసారథి నాయుడు దుప్పట్లు పంపిణీ చేశారు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అక్కడి అనాథలను గుర్తించి దుప్పట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. అలాగే మిలిగిన ప్రాంతాల్లో ఉన్న వారికి కూడా అందించేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో శ్రీకాళభైరవ ట్రస్టు చైర్మన్ వెంకటేశన్ ఉన్నారు.

వంట సామగ్రి వితరణ



ఆలయానికి వంట సామగ్రి వితరణ చేస్తున్న సురేంద్రనాయుడు కుటుంబ సభ్యులు

ఐరాల: మండలంలోని పొలకల సంతగేటులో వెలసిన శ్రీకాలభైరవేశ్వర స్వామి ఆలయానికి శనివారం పొలకల చెందిన సురేంద్రనాయుడు వంట సామగ్రి వితరణ చేశారు. ఆలయంలో ప్రతి సోమవారం నిత్యాన్నదానానికి అవసరమైన వంట సామగ్రిని తమ మనవడు లిశాన్‌కృష్ణచౌదరి పుట్టిన రోజు సందర్భంగా రూ.50 వేల విలువ చేసే వంట సామగ్రి ఆలయ నిర్వాహకులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దాతలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా రాఖీ పౌర్ణమి



అర్ధగిరి క్షేత్రంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా భక్తిప్రపత్తులతో సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆలయ ఈఓ హనుమంతు రావు పర్యవేక్షణలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం ఆలయంలో స్వామికి అభిషేకం చేయించారు. అనంతరం స్వామికి గంధం, తమలపాకులు, తులసి మాలలతో ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్దారు. అర్చకులు శాస్త్రోక్తంగా స్వామికి పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాఖీ పౌర్ణమి వేడుకలను తిలకించదానికి సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేడుకలను తిలకించడానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదాలను అందజేశారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉభయదారులచే వేదపండితులచే భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం నిర్వహించారు. పౌర్ణమి వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి ఆలయ ఈఓ హనుమంతురావు పర్యవేక్షణలో అర్చకులు ఉత్సవమూర్తికి అభిషేకం పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. పల్లకిని సుగంధపరిమళ పుష్పాలతో సుందరంగా తీర్చిదిద్దారు. పల్లకిలో కొలువుదీరిన స్వామి ఆలయం, సంజీవరాయ పుష్కరిణి చుట్టూ ప్రాకారోత్సవం చేయించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఆలయంలో చుట్టూ వైభవంగా ప్రాకారోత్సవం

కోతకు గురైన రహదారి

గుడిపాల: మండలంలోని చిత్తూరు-వేలూరు రహదారిలో నిత్యం ప్రతిరోజూ వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అయితే గత మూడు రోపులుగా కురుస్తున్న వర్షానికి రోడ్లు దెబ్బతిన్నాయి. అందులో మద్రాస్ క్రాస్ రోడ్డు సమీపంలో గల భద్రకాళమ్మ గుడి వద్ద రోడ్డు వర్షపుధాటికి కోతకు గురైంది. అధికారులు స్పందించాల్సి ఉంది.



భద్రకాళమ్మ గుడి సమీపంలో కోతకు గురైన రోడ్డు

జ్వరాలు సోకకుండా జాగ్రత్తలు

తవణంపల్లె: వర్షాకాలంలో జ్వరాలు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ మోహన్‌వేలు తెలిపారు. శనివారం మండలంలోని చారాల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 45 మంది రోగులకు వైద్య పరీక్షలు చేయించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేయించి సూచనలు, సలహాలిచ్చారు. డాక్టర్ మోహన్‌వేలు మాట్లాడుతూ వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు. జ్వరం సోకిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మోహన్‌వేలు

పరీక్షలు సకాలంలో చేయించాలి..

వృద్ధాప్యంలో బీపీ పరీక్షలను సకాలంలో చేయించాలని వైద్యాధికారి డాక్టర్ కేశవనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని కారకాంపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షానికి వారపు సంత అస్తవ్యస్తం

బంగారుపాళెం: మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ కాసింది. గంట పాటు భారీ వర్షం కురిసింది. ప్రతి శనివారం జరిగే వారపు సంతలో చిరువ్యాపారులు అవస్థలు పడ్డారు. జోరు వాన కారణంగా వస్తువులు తడిసిపోయాయి. వర్షపు నీరు జాతీయ రహదారిపై ప్రవహించడంతో వాహనదారులు సైతం ఇబ్బందులు పడ్డారు. గత ఆరు రోజులుగా ప్రతి రోజు ఏదో ఒక సమయంలో జోరువాన కురుస్తోంది.



బంగారుపాళెంలో వర్షానికి ఇబ్బందులు పడుతున్న చిరువ్యాపారులు

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

చిత్తూరు రూరల్ (కాణిపాకం): అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా బీఎన్ఆర్‌పేట పోలీసులు శనివారం ఓ మహిళను పట్టుకున్నారు. చిత్తూరు మండలం తాళంబేడు క్రాస్‌లో దిగువకండ్రికకు చెందిన 49 ఏళ్ల మహిళ మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఈ మేరకు అక్కడి చేరుకుని పట్టుకున్నారు. ఆమె నుంచి 9 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

చిత్తూరు మండల పలు విభాగాల కమిటీ నియామకం

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు మండలానికి సంబంధించి పలువిభాగాల కమిటీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ప్రకటించింది. మండల బీసీ విభాగ ఉపాధ్యక్షులుగా గురుమూర్తి, వెంకటేష్, ప్రధాన కార్యదర్శులుగా నందకుమార్, కిరణ్‌కుమార్, కామరాజు, కార్యదర్శిగా వివేకానంద, కృష్ణమూర్తి, నరేష్, సభ్యులుగా చంద్రబాబు, దామోదరం, బాబు మండడి నియమిస్తున్నట్లు ప్రకటించింది. అలాగే బూత్ కమిటీ ఉపాధ్యక్షులుగా రాజీవ్‌గాంధీ, అశోక్, ప్రధాన కార్యదర్శిగా మనోహర్, గణేష్, ఉత్తర్‌కుమార్, కార్యదర్శులుగా కిరణ్‌కుమార్, వినోద్‌కుమార్, శరణ్‌కుమార్, సభ్యుడిగా నరేష్, ఐటీ విభాగ ఉపాధ్యక్షులుగా బిందురెడ్డి, లవకుమార్, ప్రధాన కార్యదర్శిగా రోహిత్‌రెడ్డి, సాయి కిరణ్ యాదవ్, దినేష్, కార్యదర్శులుగా లీలా ప్రసాద్, ఉదయ్‌కుమార్, ఉమేష్ యాదవ్, సభ్యులుగా జయప్రకాష్, సందీప్, లీలా మోహన్, హేమంత్‌రెడ్డి, అజిత్‌రెడ్డి, మహిళ విభాగ ఉపాధ్యక్షులుగా రజని, లోకేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా పుష్ప, ధనలక్ష్మి, ప్రవీణ, కార్యదర్శులుగా భానుమతి, బుజ్జి, మరియమ్మ, సభ్యులుగా కుముద, స్వాతి, మైనారిటీ విభాగ ఉపాధ్యక్షులుగా యాసిన్, ఖాజా, ప్రధాన కార్యదర్శులుగా గౌష్‌బాష, ఇలియాజ్, ఆదం బాష, కార్యదర్శులుగా జోహర్, ఖాజాపీర్‌ను నియమించింది. పంచాయతీరాజ్ విభాగ ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, రవినాయుడు, ప్రధాన కార్యదర్శిగా లోకనాథన్, వెంకటేశులు, దామోదరం, కార్యదర్శులుగా బాలసుబ్రమణ్యం, జోహ ర్ ఖాన్, దినేష్‌కుమార్, సభ్యుడిగా రఘుబాబు, రైతు విభాగ ఉపాధ్యక్షులుగా ఉమాపతి, బుజ్జినాయుడు, ప్రధాన కార్యదర్శులుగా బాబు నాయుడు, దామోదరం, లోకేష్ నాయుడు, కార్యదర్శులుగా ఆబేల్, నాగరాజ మండడి, కమలనాథుడు, సభ్యులుగా జయపాల్, నాగేంద్రబాబు, వివేకనందా, ఎస్సీ విభాగ ఉపాధ్యక్షులుగా రఘుబాబు, జయచంద్రన్, ప్రధాన కార్యదర్శులుగా మణిగండన్, వెంకటేష్, నాగరాజ్, కార్యదర్శులుగా స్టాలిన్, ఆనందన్, కనకసుందరం, సభ్యులుగా రజిని, కేఆర్ బాబు, సోషల్ మీడియా ఉపాధ్యక్షులుగా బాలచందర్, హరీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా సచిన్, రంజిత్‌కుమార్, హరిప్రసాద్, కార్యదర్శులుగా త్యాగరాజులు, సూర్య, ఇంతియాజ్, సభ్యులుగా భాస్కర్, వినోద్, మణిగండన్, ప్రేమ్‌కుమార్, వినోద్, రాజ్‌కిరణ్, విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులుగా సంజీవ్ గాంధీ, అజిత్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా జాన్‌సన్, రాజ్‌కుమార్, శాంత్‌కుమార్, కార్యదర్శులుగా అజయ్, మనోహర్, రంజిత్‌కుమార్, సభ్యులుగా సెబాస్టిన్, దినేష్, సంతోష్, రాహుల్ అరవింద్, రాకేష్, ఇంతియాజ్, వలంటీర్ విభాగ ఉపాధ్యక్షులుగా వినోద్, సతీష్, ప్రధాన కార్యదర్శులుగా విజయ్‌కృష్ణ, లోకేష్, అశోక్, సభ్యులుగా పల్లవి, శేఖర్, వినోద్‌కుమార్, సభ్యుడిగా మోహన్‌కృష్ణ, యూత్ విభాగ ఉపాధ్యక్షులుగా జోహర్, వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా రాజా, కిషోర్, శ్రీధర్, సభ్యులుగా రమేష్, ప్రకాష్, చిట్టిబాబు, చంద్రప్రకాష్, దినేష్‌ను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

రక్షాబంధన్



విజయానందరెడ్డికి రాఖీ కడుతున్న మహిళ నేతలు

చిత్తూరు కార్పొరేషన్: రక్షాబంధన్‌ను పురస్కరించుకుని పలువురు మహిళ నాయకులు వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డికు రాఖీ కట్టారు. శనివారం ఆయన నివాసంలో చిత్తూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అంజలిరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి గాయత్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు హరీషారెడ్డి, ఎంపీటీసీ ప్రతిమారెడ్డి, మహిళ నాయకులు కౌసర్, శాంతి, విజయశాంతి రాఖీ కట్టించుకుని శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డికి కూడా వారు తిరుపతి వెళ్లి రాఖీ కట్టారు

జోరువాన

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గంలో శనివారం సాయంత్రం జోరువాన కురిసింది. పలు ప్రాంతాలు చిగురుటాకులా వణికాయి. వరుణుడు విరుచుకుపడడంతో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. కాలువలు, వంకల్లో నీరు పొంగి పొర్లింది. పలు గ్రామాల్లో కరెంటు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడడంతో జనం ఇబ్బంది పడ్డారు.